# నాగరికత నవ్వింది

చెన్ను సుశీలారామం

**"ఒరే...** సూర్యం.... సూర్యం...."

"ఆఁ... వచ్చె... వచ్చె.... ఏఁవోయ్! భార్యామణీ! నేను వెళ్తున్నాగానీ, తలుపేసుకో..." భార్యకు చెప్పి బైట పడ్డాడు సూర్యం. సూర్యం, చంద్రం వాకింగ్ మొదలెట్టారు.

సూర్యనారాయణ, చంద్రరావు మంచి స్నేహితులు, ఆప్తులు. ఇద్దరూ ఒకే ఊళ్ళో పుట్టి పెరిగారు. ఒకే స్కూల్లో చదివారు. ఇద్దరికీ ఒకే ఆఫీసులో పని దొరికింది. ప్రస్తుతం ఇద్దరూ రిటైరయ్యి పెళ్ళికెదిగి వున్న కూతుళ్ళకు, వరుళ్ళనెదికే పనిలో పడ్డారు. రోజులో ఏ పనికైనా ఎగనామం పెడతారుగానీ, ఉదయం పూట ఇద్దరూ కలిసి వాకింగ్‌కి వెళ్ళే పని మాత్రం మానుకోరు. ఎన్ని పనులున్నా సరే ఇద్దరు స్నేహితులూ మార్నింగ్ వాక్ పేరిట కలుసుకుని, ఒకరి కష్టసుఖాలు మరొకరు కనుక్కుంటూ మంచి చెడు మాట్లాడుకుంటుంటారు.

"ఒరే సూర్యం! ఈ ఏడాదన్నా మన పిల్లలకు ఆ మూడు ముళ్ళు వేయించేస్తే బావుంటుందిరా..."

"నిజమేరా! ఆ భగవంతుని నిర్ణయం ఎలా ఉందోగానీ, ఈ శ్రావణమాసం నాటికి సంబంధాలు సెటిలయ్యి అమ్మాయిల పెళ్ళి జరిపిస్తే మన బాధ్యత తీరిపోతుంది".

"నువ్వన్నది నిజమేగానీ ఆ వచ్చేవాళ్ళకి మన పిల్లలు నచ్చాలి గదా!"

"ఎందుకు నచ్చర్రా? మన పిల్లలకేవన్నా కన్నొంకరా? కాలొంకరా? బంగారపు బొమ్మలు గదరా..."

"ఆ... ఆ... కాకిపిల్ల కాకికి ముద్దని మన పిల్లలు ఎలాగున్నా మనకు బాగానే కనిపిస్తారు. వచ్చేది అమెరికా పెళ్ళికొడుకులాయె. వాళ్ళ అభిప్రాయాలేంటో, అభిరుచిలెలాంటివో..."

"వాళ్ళు వచ్చేది అమెరికా నుంచేగానీ, అంతరిక్షం నుంచి కాదుగా! అయినా ఆ అబ్బాయిలు పుట్టి పెరిగింది అనకాపల్లిలో. వాళ్ళకి తప్పనిసరిగా మనమ్మాయిలు నచ్చి తీర్తారుగానీ, నువ్వనవసరంగా, వర్రీ కాకు. అన్నీ సెటిలైనట్టే ఫైనల్‌గా అబ్బాయిలకు, మనమ్మాయిలునచ్చితే ముహూర్తాలు పెట్టేసుకోవడమే... ఒరే చంద్రం! అమ్మాయిలిద్దరి పెళ్ళిళ్ళూ ఒకే పందిట్లో జరిపిద్దాంరా..."

"అంటే... ఇంతవరకూ నీకెలాంటి అభిప్రాయం లేనట్టు... ఇప్పుడే ఆలోచనొచ్చినట్టు మాట్లాడుతున్నావేమిటి? ఒరే మనం పుట్టింది మొదలు ఈనాటి వరకూ ఒకే మాటగా, ఒకే బాటగా సాగిపోతున్నాం. మనల్ని చూసి చాలామంది ఈర్ష్య పడుతుంటారు. మనదృష్టం బావుండి మనకు దొరికిన ఇల్లాళ్ళు కూడా, మనలాగే ఎంతో ఆత్మీయుల్లా కలిసిపోయారు. అన్నిటికంటే ముఖ్యమైంది, మనకు రాబోయే అల్లుళ్ళు... అమెరికాలో ఒకే దగ్గర పనిచేస్తూ మంచి ఫ్రెండ్స్ కావడం, ఇంతకు మించి మనక్కావలసిందేవుందిరా?..."

"ఒరే సూర్యం... మనిద్దరం ఇలాగే చివరి శ్వాస విడిచేవరకూ కలిసి ఉండాల్రా... ఒకరు



# ఆడవాళ్ళూ మీకు జోహార్లు

కాకాని కమల

## మంచిపనే చేసింది !

అన్యాయం జరిగినప్పుడు స్త్రీ తల వంచుకోవటంతోనే ఇంతకాలం జరిగిపోయింది. అందుకే దారుణాలు ఎక్కువ అవుతున్నాయి. కాని నిజంగా అన్యాయం జరిగిన స్త్రీ గనుక ఎదురు తిరిగితే స్త్రీ సమస్యలు ఎన్నో మెరుగు పడతాయి.

మోహన్‌బాబు, జయసుధ నటించిన ప్రభాకర్‌రెడ్డి కథతో నిర్మించిన 'గృహప్రవేశం' సినిమా మనందరికీ తెలుసు. తరచూ టీ.వి.లో ఏదో ఒక ఛానల్‌లో వస్తూనే ఉంటుంది. ఆ సినిమా చాలా బాగుంది కూడా. అలాంటి సినిమాల వల్లే సమాజంలో చైతన్యం కలుగుతుంది కూడా.

పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో ఒక యువతిని చేయి పట్టుకొని అత్యాచారం చేయబోయిన యువకుడితో వివాహం జరిపించాలని కోరుతూ ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల పాటు గ్రామంలోని ఆర్ అండ్ బి రహదారిపై రాస్తారోకో, ధర్నా నిర్వహించారు.

ముత్యాలపల్లికి సంబంధించిన గౌరి (18)ని అదే గ్రామానికి చెందిన కొల్లాటి గంగాధరరావు అనే యువకుడు చేయి పట్టుకొని అత్యాచారం చేయబోగా గ్రామస్తులు వచ్చి రక్షించారు. ఈ యువకునితోనే తనకు వివాహం జరిపించాలని బాధితురాలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తర్వాత నడిరోడ్డుపై టెంటు వేసి ఆ యువతి, తల్లిదండ్రులు కలిసి ధర్నా, రాస్తారోకో చెయ్యడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పోలీసులు, రెవిన్యూ అధికారులు కల్పించుకొని వెళ్ళి సంఘటనా స్థలంలో ఇరు వర్గాల పెద్దలతో చర్చలు జరిపి సమస్యలకి షరతులతో పరిష్కారం కుదిర్చారట. గౌరి ఏం చదువుకుందోగానీ మంచి పనే చేసింది. అత్యాచారం, అవమానం జరిగాయని ఏడుస్తూ కూర్చోవటం, లేదా ఆత్మహత్య చేసుకోవటం లాంటిది చేయలేదు. ఇంతకాలం స్త్రీలు అలా చేస్తూ వుండడంతో



అన్యాయాలు జరుగుతూనే వున్నాయి. కాని స్త్రీలు ఎదురుతిరిగితే భయపడతారు. మేకని బలి ఇస్తారుగానీ, పులిని ఎవరైనా బలి ఇస్తారా?

అన్యాయం అవుతున్న స్త్రీలకి గౌరి ఒక బాట చూపింది. అన్యాయాలు సహించటానికి మంగళగీతం పాడింది. ఏమంటారు? గౌరి మంచి పనే చేసింది అంటారని నాకు తెలుసు! ❀

ముందు, ఒకరు వెనకాల కాకుండా ఇద్దరం ఒకేసారి తనువులు చాలిస్తే..."

"బాగానే ఉంటుంది. కాని నువ్వు చెప్పిన విధంగా జరగాలంటే అదిగో అలా చూడు. ఆ పట్టాలమీద నడుస్తూ వస్తుందే... ఆ రైలుకెదురుగా వెళ్ళి నిలబడ్డామనుకో..."

"అబ్బ ... చాల్లే ఊరుకోరా... అయినా శుభమాని పిల్లల పెళ్ళి మాటలు మాట్లాడుకుంటూ, మధ్యలో ఈ చెత్త టాపిక్ ఎందుకు? పైన తథాస్తు దేవతలుంటార్ట. మన నోటెంట మంచి మాటలు మాట్లాడుకోవాలి..."

"సర్లేరా! మన తథాస్తు దేవతలు, మువ్వాను.... ఒరే చంద్రం వచ్చేది అమెరికా అబ్బాయిలు గదా... వాళ్ళు ఇక్కడున్నన్ని రోజులూ మన లక్ష్మి, పార్వతుల్ని మోడ్రన్‌గా తయారవ్వమని, వాళ్ళతో ఫ్రీగా మూవ్ అవ్వమని చెప్పాలి..."

"సూర్యం... అదే నాకు నచ్చింది... మన పిల్లలు, వాళ్ళు పుట్టి పెరిగిన పద్ధతుల్లో వాళ్ళు నడుచుకుంటారు. అంతేగాని, మోడ్రన్‌గా తయారవ్వడం... ఆడ, మగ తేడా లేకుండా విచ్చలవిడిగా తిరగడం మంచి పద్ధతి కాదు..."

"అయ్యయ్యో.. చూడబోతే నువ్వే ఈ సంబంధాన్ని చెడగొట్టేలాగున్నావే! ఒరే చంద్రం ఎప్పుడో బి.సి.నాటి కబుర్లు చెప్తున్నావేంట్రా?"

ఇప్పటి రోజులు. ఈ కాలం పిల్లలు ఎలా వుంటున్నారో... అందునా అమెరికాలో ఎలా వుంటారో... నీకు మాత్రం తెలీదట్రా? వాళ్ళొచ్చేసరికి, మన పిల్లల్ని అమ్మమ్మల్లా తయారుచేసి, కూర్చోబెట్టి నన్ను ముట్టుకోకు, నామాల కాకిలా, నడుచుకోమన్నావనుకో... ఆపెళ్ళి కొడుకులు కాస్తా ఇట్నుండిటే అమెరికా పారిపోతారు. ఇంక వారం రోజులు గూడా టైం లేదు. మీ పార్వతికి, అన్నీ నచ్చజెప్పి వచ్చే పెళ్ళి కొడుకుతో ఎలా మసలుకోవాలో అన్నీ వివరంగా చెప్పు. వాళ్ళ దగ్గర మన పిల్లలు మ్మె...మ్మె...మ్మె... అంటూ నసిగారనుకో... ఇంతే సంగతులు. మనమిచ్చే కట్న కానుకలు కుర్రాళ్ళ తల్లిదండ్రులకు అంతగా నచ్చకపోయినా మనమ్మాయిలు నచ్చారు. ఫైనల్‌గా పెళ్ళి కొడుకులు ఓ.కే. చేస్తేనే ముహూర్తాలు పెట్టుకోవచ్చన్నారు. మా లక్ష్మికి నేను ఎప్పుడో అన్నీ నూరిపోశాను. పద... పద... అలా నడుస్తూ మాట్లాడుకుందాం..."

* * *

అనుకున్న రోజు రానే వచ్చింది. అబ్బాయిలు వచ్చి లక్ష్మిని, పార్వతిని చూశారు. ఇద్దరికీ అమ్మాయిలు నచ్చారన్నారు. సూర్యం, చంద్రం తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు. వాళ్ళ హృదయాలు ఆనందంతో నిండిపోయాయి.

"చాలా సంతోషం బాబూ... మరి ముహూర్తాలు, పెట్టించమంటారా? మీరు ఇండియాలో వుండేది నెల రోజులే కదా!"

"అవును. పెళ్ళి చేసుకుని భార్యల్ని వెంట బెట్టుకుని అమెరికా వెళ్ళాలన్నది మా ఆలోచన. మీరు పెళ్ళి ప్రయత్నాలు చేసుకోండి. ఈ రోజు మేం నలుగురం కాస్సేపలా తిరిగొస్తాం. మీకు

అభ్యంతరం లేదనుకుంటాను..."

చంద్రం ఏదో అనబోయేంతలో సూర్యం అతన్ని కళ్ళతోనే వారించాడు. "అలాగే బాబూ! మీరు వెళ్ళి రండి. ఊరంతా చూసి రండి..."

"థ్యాంక్యూ అంకుల్" నలుగురూ కారెక్కి బయల్దేరి వెళ్ళారు. అది సాయం సమయం. వాతావరణం చల్లగా హాయిగా ఉంది. నలుగురూ బీచ్‌కెళ్ళారు. జనసమ్మర్దం లేని చోటు చూసుకుని కూర్చున్నారు.

"ఏమో అనుకున్నా గానీ, మన ఇండియన్స్‌లో కూడా చాలా మార్పొచ్చిందిరా. చూడు నా వుడ్‌బి, లక్ష్మి, ఎంత మోడ్రన్‌గా తయారయ్యిందో? మా మామగారు కూడా అభ్యుదయ భావాలున్న మనిషిలాగే ఉన్నారు. అందుకే మనం అడగ్గానే వీళ్ళని మనతో పంపించారు..." విష్ణు అన్నాడు.

"నీ వరకూ అదృష్టవంతుడివేరా... కాని నా విషయమే ఎటూ తేలకుండా వుంది. ఒకే దగ్గర వుంటున్నారు. ఇద్దరూ చాలా క్లోజ్ ఫ్రెండ్సన్నారు. కాని నా వుడ్ బి ఎలా ఉందో చూడు. మనం వీళ్ళని బైటకి తీసుకెళ్తామన్నప్పుడు మా మాంగారి ముఖం చాలా అయిష్టంగా పెట్టారు..." శివం అన్నాడు.

"ముఖం ఎలా పెడితేనేం?" వాళ్ళమ్మాయిని మనతో పంపించారు గదా! నీ వైఫ్‌ని మార్చుకోవాల్సిన బాధ్యత నీది..."

"ఆరు గజాల చీరతో, అరమీటరు బ్లౌజుతో ఒళ్ళంతా కప్పుకు తిరుగుతారు. ఏంటి పార్వతీ! ఎందుకిలా తయారయ్యావు? మీ ఫ్రెండ్‌లా నువ్వు కూడా చుడీదార్ వేసుకోలేదేం?"

"నాకు అలాంటి డ్రస్సులు ఇష్టం వుండవు..." మొహమాట పడుతూ చెప్పింది పార్వతి.

"చచ్చాం పో... రేపు అమెరికాలో నువ్వు వేసుకోవాల్సినవి అలాంటి డ్రస్సులే..."

"అంటే అక్కడ చీరలు కట్టే ఆడవాళ్ళే వుండరా?"

"వుండరు ... డెబ్భై ఏళ్ళవాళ్లయినా డ్రస్సులే వేసుకుంటారు. ఎక్కడో ఇలా, నీ లాంటి వాళ్ళు చాదస్తంగా చీరలు కడతారు... సర్లే రేపు షాపింగ్‌కెళ్ళి డ్రస్సులు తీసుకుంటాను నీకు. ఒరే విష్ణూ! ఇక్కడంతా దర్టీగా వుంది. ఏదన్నా స్టార్ హోటల్‌కి పోదాం రా... అక్కడ డబుల్ రూం తీస్కొని మన జంటలు విడివిడిగా మనసులు విప్పి మాట్లాడుకుందాం...."

"ఓ.కే. నేనూ అదే మాట చెప్పబోతున్నాను. ఇంతలో నువ్వే అనేశావు. డాళింగ్ పద పోదాం..." అంటూ లక్ష్మిని పైకి లేపి, ఆమె భుజం చుట్టూ చెయ్యి వేసి, దగ్గరకు లాక్కున్నాడు విష్ణు.


తనని టచ్ చెయ్యబోయిన శివాన్ని మృదువుగా వారించింది పార్వతి. "దయచేసి మన పెళ్ళి జరిగే వరకూ మనం దూరంగా వుండటం మంచిది. మీరు ఏం మాట్లాడాలన్నా ఇక్కడే మాట్లాడండి. అంతేగాని, నేను మట్టుకు మీతో హోటల్ రూంకి రాను. ఇలాంటివి నాకు ఇష్టం వుండదు..." నిష్కర్షగా చెప్పేసింది.

"వ్వాట్ ... నాన్సెన్స్ యు ఆర్ టాకింగ్? ముట్టుకుంటేనే నీ పవిత్రత పోతుందా? నాతో హోటల్ రూం కొస్తే నీ శీలం పోతుందా? రేపో మాపో నీ మెళ్ళో మూడు ముళ్ళు వెయ్యబోయేవాణ్ని. ఎవరో పరాయివాడికి మల్లే నాకు ఇన్ని ఆంక్షలు పెడుతున్నావేంటి? డిగ్రీ చదివినా నీలో మూర్ఖత్వం పోలేదా? ఈ కాలంలో కూడా ఇంత అనాగరికంగా ఉన్నారంటే

## విక్రమ్‌పై ఆశలు

ఒకప్పుడు విక్రమ్ తెలుగులో ఎన్నో చిత్రాలు, చిన్నా చితకా పాత్రలు చేశాడు. అలాగే, అదే దశలో ఓ చిత్రాన్ని హీరోగా అంగీకరించి చేశాడు. ఆ సినిమా మధ్యలో ఆగిపోయింది. ఈ మధ్యలో విక్రమ్‌కు కాలం కలిసొచ్చి తమిళంలో టాప్ హీరోల్లో ఒకడిగా ఎదిగాడు. 'యూత్' అనే చిత్రాన్ని గోకికార్ భజరంగ జయదేవ్ నిర్మాత విక్రమ్‌తో మధ్యలో ఆపేసిన సినిమాను పూర్తి చేసి విక్రమ్ ఇమేజ్‌ను క్యాష్ చేసుకోవాలనుకుంటున్నాడు. దీన్ని తమిళంలో కూడా డబ్బింగ్ చేసి రెండు భాషల్లో లాభాలు ఆర్జించాలని ఆ నిర్మాత ప్లాన్.





# (గళ్ల) నుడి కట్టండి!

**ఆధారాలు:**

**కూర్పు : పోపూరి విశ్వనాథ్**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 | | | 2 | ■ | 3 | |
| | ■ | ■ | 4 | | | ■ |
| 5 | | 6 | | ■ | | ■ |
| ■ | ■ | | ■ | 7 | | 8 |
| ■ | 9 | | | | ■ | |
| 10 | ■ | | ■ | | ■ | |
| 11 | | ■ | 12 | | | |

## అడ్డం

1. అడిగేవాడికి .... లోకువ అని సామెత
3. తోక తెగిన గూఢచారి
4. కాపు
5. మొగుడు తిరగబడితే ఏమవుతుంది?
7. వినోద కార్యము
9. వెనక్కి చేసే ప్రయాణము
11. ఒక తీగ
12. వంద పద్యాలు

## నిలువు

1. బధిరుడు
2. ఇంటి వెనుక దొడ్డి (పైకి)
3. అర్థశాస్త్రాన్ని రాసినవాడు
6. నెమ్మది
7. ఉగాది నాడు దీనితో పచ్చడి చేస్తారు
8. పురై
10. ధూపం పైకొచ్చింది

**పజిల్ చేరవలసిన తేదీ**
**31-5-2003**
**అన్ని సమాధానాలు సరిగ్గా రాసిన వారిలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి 5 గురికి రూ. 75/- చొప్పున అందచేస్తాము**

ఈ క్రింది కూపన్ పూర్తిచేసి దీనిని మీ జవాబుతో జతపర్చాలి.

పేరు ..........................................................

చిరునామా..........................................................

..........................................................

..........................................................

పిన్‌కోడ్ : ☐☐☐☐☐☐

**07-05-2003 (గళ్ళ) 'నుడి కట్టండి'కి లాటరీ పద్ధతిలో ఎంపికైన విజేతలు**

1. వి. అరుణకుమారి, గోదావరిఖని
2. పి. బాలాజీ, చెన్నయ్
3. ఎన్. జనార్ధన్, వరంగల్
4. బి. మల్లిక, సత్తెనపల్లి
5. కె. మహేష్, నర్సీపట్నం

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| పా | పా | ల | భై | ర | వు | డు |
| చి | ■ | య | ■ | ప్ప | ■ | గు |
| క | జ్జి | కా | య | లు | ■ | ణు |
| లు | ■ | రు | ■ | ■ | వ | స |
| ■ | వి | డు | ల | ద | ■ | ■ |
| గు | రి | ■ | న | ■ | పా | త్తు |
| ■ | వి | చ్చ | ల | వి | డి | ■ |

నమ్మలేకపోతున్నాను..."

"మీరెలా అనుకున్నా నాకు అభ్యంతరం లేదు. పెళ్ళి కాకుండా మీతో తిరిగితే అది నాగరికత... లేకుంటే అది అనాగరికత అని మీరనుకుంటే దానికి నేను బాధ్యురాలిని కాదు. ఆడగానీ, మగగానీ ఇండియాలో గానీ, అమెరికాలోగానీ ఎవరి హద్దుల్లో వారుండాలన్నది నా సిద్ధాంతం. చిన్నప్పటి నుంచి మా అమ్మ నాన్న నాకిదే నేర్పారు..."

అప్పటికే శివం ముఖం అప్రసన్నంగా మారడం గమనించి కంగారు పడుతూ స్నేహితురాలిని చెయ్యి పట్టి కాస్త అవతలగా తీసుకెళ్ళింది లక్ష్మి.

"పారూ... ఏంటే ఇది? నీకు మతి పోలేదుగదా! వాళ్ళు అమెరికాలో వుంటున్నారు. వాళ్ళ పద్ధతులు బట్టి వాళ్ళ దృష్టిలో ఇలాంటివి తప్పులేదు. ఐనా కాస్సేపు సరదాగా హోటల్‌కెళ్ళి వస్తే నీ సొమ్మేదో పోయినట్టు మాట్లాడతావేంటే? చూడు నీ తలతిక్క మాటలకి శివంగారు ఎలా ముఖం మాడ్చుకున్నారో... మరేం మాట్లాడక నోర్మూసుకుని బయల్దేరు..."

"లక్ష్మీ! నేనే కాదు, నిన్నూ వెళ్ళొద్దంటున్నాను. అయినా ఆ మాటలేవో మాట్లాడడానికి ఈ బీచ్‌లో ఏంటి అభ్యంతరం? హోటల్ రూంకెళ్ళి ఒంటిగా మాటలేంటే అసహ్యంగా? దేనికైనా కీడెంచి మేలెంచమన్నారు పెద్దలు..." చీవాట్లేసింది పార్వతి.

"చాల్లే ఆపింక నీ ముసలమ్మ కబుర్లు. నువ్వీ జన్మకు మారవు. ఇక్కడే ఇలా నీతిసూత్రాలు వల్లిస్తున్నావు. ఇంక పెళ్ళయి అమెరికా వెళ్ళాక నీతో మీ ఆయన ఎన్ని అగచాట్లు పడాలో గదా! నువ్వెన్ని చెప్పు. నువ్వు రాకపోయినా సరే నేను విష్ణుతో హోటల్ రూం కెళ్ళడానికి నిశ్చయించుకున్నాను. పారూ మరొక్కసారి ఆలోచించుకో. మనం కాస్త ఎడ్వాన్సుగా వుండి, వాళ్ళని ఎంకరేజ్ చేస్తే మనల్ని వదలిపెట్టరు. అలా

## పరీక్షలు దగ్గర పడుతుంటే గుండెల్లో దడ...

## వళ్ళంతా వణుకు...

## చెప్పలేనంత ఆందోళన, డిప్రెషన్, టెన్షన్...

## మీరు 'టాపర్' కాకుండా ఏ 'సైతానులు' అడ్డుపడుతున్నాయి?

## మీ భయాన్ని జయించి పరీక్షల్లో టాపర్ కావటం ఎలా?

## అసలు పరీక్షలంటే భయం ఎందుకు?

*'మృత్యుమృదంగం'* వంటి నవలల ద్వారానే కాకుండా *'లైఫ్ మేనేజ్‌మెంట్'*, *'థింక్ బిగ్'* వంటి పర్సనాలిటీ డెవలప్‌మెంట్ పుస్తకాలు రాసి తెలుగు, కన్నడ భాషల పాఠకుల హృదయాల్లో సంచలనం సృష్టిస్తున్న సెన్సేషనల్ రచయిత

## ఆదెళ్ళ శివకుమార్

ప్రత్యేకంగా **ప్రియదత్త** పాఠకుల కోసం రాస్తున్న

మీ వ్యక్తిత్వాన్ని పరిమళింపజేసే

ధారావాహిక

## పై వారమే ప్రారంభం!


కాకుండా మనం అంటీ ముట్టనట్టున్నామనకో... వీళ్ళెక్కడో పల్లెటూరి గబ్బిలాయిల్లాగున్నారు. వీళ్ళని అమెరికా తీసుకెళ్ళి ఏం పాట్లు పడతాంలే అన్న అభిప్రాయానికొచ్చేసి మనకి గుడ్‌బై కొట్టేసిపోతారు. ఈ నాలుగు రోజులూ వీళ్ళని మనం కోపరేట్ చేస్తే మన మోజులో పడి కట్నం విషయంలో కూడా పెద్దగా పట్టించుకోరు. మన కట్న కానుకల కోసం మనవాళ్ళు వున్న ఇళ్ళు కాస్తా అమ్ముకునే స్థితిలోకొచ్చారు. వాళ్ళకోసం మనం ఈ మాత్రం చెయ్యలేమా? విష్ణు చెప్పినట్టల్లా వింటూ అతన్ని లౌక్యంగా మేనేజ్ చెయ్యమని మా నాన్న చెప్పాడు..."

స్నేహితురాల్ని తిరస్కారంగా చూస్తూ అక్కడ్నుంచి కదిలింది పార్వతి. "ప్లీజ్ శివంగారూ! నేను మీతో రాలేను. నన్ను మా ఇంటి దగ్గర డ్రాప్ చెయ్యండి..."

"అంటే... నీ మనసు మార్చుకోవన్న మాట. ఎవరో పరాయివాడితో వెళ్తున్నట్టు ఫీలవుతావేంటి? కాబోయే భర్తతోనే గదా నువ్వు గడిపేది..." నచ్చచెప్పబోయాడు శివం.

"మీరు నా మెళ్ళో మూడు ముళ్ళు వేశాక మీ ఇష్టం. మీరెక్కడికి రమ్మన్నా నేను రెడీ..."

"పార్వతీ... నువ్వు మరీ ఇలా మాట్లాడ్డం ఏం బావుండలేదు. పెళ్ళయ్యాక మొగుడూ పెళ్ళాలిద్దరూ ఎక్కడికి తిరిగినా, ఏం చేసినా ఇప్పుడున్న థ్రిల్ రాదు. ఇప్పుడు ఎంజాయ్ చేసిన రోజులే మనం లైఫంతా గుర్తుంచుకునేది. ఇదిగో ఆఖరిసారిగా అడుగుతున్నాను. నువ్వు నాతో వస్తున్నావా లేదా?" కోపంగా అడిగాడు శివం.

మారు మాట్లాడకుండా వచ్చిన దారినే నడక మొదలెట్టింది పార్వతి.

"సారీరా శివం. లక్ బావుండలేదు. నువ్వు ఏదన్నా పిక్చర్‌కెళ్ళు. నేను, లక్ష్మి కాస్సేపు హోటల్ రూంలో కబుర్లు చెప్పుకుని నిన్ను పికప్ చేసుకుంటాం. ఇంతకీ ఏ థియేటర్‌కెళ్తావు? అలంకార్‌లో మంచి ఇంగ్లీషు పిక్చర్ ఆడుతోంది. పద... నిన్నక్కడ డ్రాప్‌చేసి మేం వెళ్తాం..."

విష్ణు మాటలతో ధుమధుమలాడుతూ వచ్చి కార్లో కూర్చున్నాడు శివం. తన పక్కనే కూర్చున్న లక్ష్మి నడుం చుట్టూ చెయ్యేసి కారు డ్రైవ్ చేస్తున్నాడు విష్ణు. అతని స్పర్శ మత్తుగా, గమ్మత్తుగా ఏదో లోకంలోవిహారంపజేసింది. లక్ష్మిని.

ఆ రోజే శివం ఏం మాట్లాడకుండా అట్నుండటే వాళ్ళ ఊరు వెళ్ళిపోయాడు. విష్ణు

నాలుగు రోజుల పాటు లక్ష్మిని హోటళ్ళ వెంట, పార్కులు, బీచ్‌ల వెంట తిప్పుకుని కొత్త పెళ్ళి కొడుకు హోదాలో అన్ని మర్యాదలూ జరిపించుకుని పదిహేను రోజుల్లో ముహూర్తం పెట్టించమని చెప్పి వాళ్ళ ఊరు వెళ్ళాడు.

"చూడు... ఇప్పుడేమైందో... నీ చాదస్తంతో పిల్ల బుర్ర చెడగొట్టి దాని పెళ్ళి ఆగేలా చేశావు. ఛ... ఛ... పిల్లలకి తెలియకపోతే మనం నచ్చచప్పాలి..." చంద్రాన్ని చీవాట్లు వేశాడు సూర్యం.

"ఒరే సూర్యం!" పెళ్ళి జరగాలన్నా, ఆగాలన్నా ఏదీ మన చేతుల్లో లేదురా... అంతా విధి రాత. మనం నిమిత్తమాత్రులం..."

"నీ వేదాంతం మండినట్టే ఉంది. చేసిందంతా చేసి ఇప్పుడు సమర్థించుకుంటున్నావా? నా అల్లుడేమో ముహూర్తం పెట్టమని గ్రీన్ సిగ్నలిచ్చి వెళ్ళాడు. నీక్కాబోయే అల్లుడు చూడు... రెడ్ సిగ్నల్‌తో ఫుల్‌స్టాప్ పెట్టేశాడు. ఊరెళ్ళినవాడు ఇప్పటివరకూ ఏ సమాచారం లేకుండా వున్నాడు. జరిగిందేదో జరిగిపోయింది. రేపే మనిద్దరం వెళ్ళి శివ తల్లిదండ్రుల్ని బతిమాలో, బామాలో ఒప్పించి వద్దాం...."

వీళ్ళిలా మాట్లాడుకుంటుండగానే పోస్ట్‌మేన్... ఇద్దరి పేర్న ఉన్న రెండు ఉత్తరాలిచ్చి వెళ్ళాడు. మొదటగా కవరు విప్పిన సూర్యం పైకి చదవసాగాడు.

"మహారాజశ్రీ సూర్యనారాయణగారికి సత్యమూర్తి రాయునది ... ఇలా రాయాల్సి వచ్చినందుకు మన్నించండి. మా అబ్బాయి విష్ణుకి అర్జెంటుగా రమ్మని ఫోన్ రావడంతో నిన్ననే అమెరికా బయల్దేరి వెళ్ళిపోయాడు. మావాడికి, మీ అమ్మాయి నచ్చలేదట. మీరు అన్యథా భావించక... మీ అమ్మాయికి మరో సంబంధం చూసుకోండి". చదువుతున్న సూర్యానికి కళ్ళు బైర్లు కమ్మినట్లయ్యి ఉత్తరాన్ని జారవిడిచి అలాగే నిస్సత్తువగా కుర్చీలో కూర్చుండిపోయాడు.

ఉత్తరాన్ని తన చేతుల్లోకి తీసుకుని, ఆత్రంగా చదివాడు చంద్రం. "మా వాడికి మీ అమ్మాయి కేరెక్టర్ మీద సదభిప్రాయం లేదట. ఇలాంటి మనస్తత్వం వున్నవాళ్ళు అమెరికా వెళ్తే అక్కడ మరీ బరితెగించిపోతారని, లక్షణంగా సంసారపక్షంగా వున్న పిల్ల దొరికినపుడే పెళ్ళాడతానని చెప్పి, మేమెంత నచ్చచెప్పబోయినా వినిపించుకోకుండా వెళ్ళిపోయాడు. పెళ్ళాడేది వాడు, మీ అమ్మాయితో సంసారం చెయ్యబోయేది వాడు, మేం ఆశించిన కట్నం మీరు ఇవ్వలేకపోయినా పోనీలే పాపం లక్షణమైన కుటుంబం కదా అని భ్రమపడ్డాం. మేం బతిమాలి, బామాలి మా వాడితో మీ అమ్మాయి మెళ్ళో మూడు ముళ్ళు వేయించినా ఆ తర్వాత జరిగే విపరీత పరిణామాలకు నేను బాధ్యుణ్ణి కాలేను. అలాంటి పాపాన్ని మూట గట్టుకోలేను. మీరు అన్యథా భావించక మీరు తగ్గ అల్లుణ్ణి మీరు వెదుక్కోండి... మీ మనసు నొప్పిస్తే క్షమించండి..."

ఇట్లు, సత్యమూర్తి

ఎంత మోసం, ఎంత దగా, ఎంత పన్జేశారు? వాళ్ళని ఏం చేసినా పాపం వుండదు. మనిద్దరం ఈ సాయంత్రం బండికే వెళ్ళి ఆ వూళ్ళో పెద్దల్ని పిలిచి సత్యమూర్తిని నిలేసి అడుగుదాం. పిల్లమీద అలాంటి అభాండాలు వేస్తారా? వాళ్ళకెన్ని గుండెలు?" సూర్యాన్ని ఓదారుస్తూనే ఆవేశపడిపోతున్నాడు చంద్రం.

విషయం విన్న సూర్యం భార్య ఘొల్లుమంది. లక్ష్మి స్థాణువులా వుండిపోయింది. తండ్రి పేర్న వచ్చిన ఉత్తరాన్ని అందుకుని చదువుకుంది పార్వతి. అది శివం తండ్రి రాసింది... "శివానికి పార్వతి నచ్చిందని, ఇరవై రెండో తేదీ ఇద్దరి పేరు మీద మంచి ముహూర్తం కుదిరిందని, ఆ లగ్నానికే పెళ్ళి జరిపిద్దామనీ..." ఇదీ దాని సారాంశం.

"ఒరే చంద్రం ఎంత పని జరిగిందిరా... నాగరికత పేరుతో అమ్మాయిని, వాడి కూడా తిప్పుకున్నాడు. కాదు... కాదు... నేనే తిప్పాను. ఊరందరికీ తెలుసు నా కూతురు వాడితో తిరగడం, ఇప్పుడింక దీనికి జన్మలో పెళ్ళి జరుగుతుందంటావా? ఇంక మేం ఏ నుయ్యో గొయ్యో చూసుకోవాల్సిందే... " సూర్యం వాపోయాడు.

"ఛ... అవేం మాటల్రా? అతగాడు తప్పితే ఇంక లోకంలో పెళ్ళికొడుకులే దొరకరంటావా? లోకమేమన్నా గొడ్డుపోయిందనుకున్నావా? పార్వతి పెళ్ళి ముహూర్తం సమయానికే లక్ష్మికి తగిన వరుణ్ణి వెదికి... మనిద్దరమ్మాయిలు పెళ్ళిళ్ళూ ఒకే ముహూర్తానికి ఒకే పందిట్లో జరిపించే పూచీ నాది. ఇంక నువ్వు ఎలాంటి దిగులూ పెట్టుకోవద్దు..."

తండ్రి మాటలకు అడ్డొచ్చింది పార్వతి. "నాన్నా! నేనీ పెళ్ళి చేసుకోను. ఆ శివం అంటే నాకెంత మాత్రం ఇష్టం లేదు. అతని కేరెక్టర్ మీద మంచి అభిప్రాయమూ లేదు. దయచేసి ఇంక నాకేం చెప్పొద్దు. నా నిర్ణయానికి తిరుగులేదు..." తన అభిప్రాయాన్ని నిష్కర్షగా తేల్చి చెప్పి అక్కడో బాంబు పేల్చి వెళ్ళిపోయింది పార్వతి.

❋

## స్త్రీ సూక్తులు

- యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః
  స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారు.
- మహిళా చైతన్యం మనుగడకు జీవగర్ర
- స్త్రీలు ఎక్కడ విద్యావంతులై ఉంటారో ఆ దేశం అభివృద్ధి పొందుతుంది.
- ఆడది అబల కాదు, సబల. అబల అంటే బలం లేనిదని కాదు అద్భుతమైన బలం కలదని. అ అంటే సంస్కృతంలో ఓంకారమని బ్రహ్మ విష్ణువులని రకరకాల అర్థాలున్నవి. అందుకనే వారందరి శక్తి ఈమెలో ఉన్నవని చెప్పటానికి ఒక్కో పర్యాయం అబల అని పేర్కొంటారు. సబల కూడా.
- గుణిషు నచలింగం - నచవయః
  మంచి అనేది ఉంటే వారు స్త్రీలు గానీ, పురుషులు గానీ గౌరవింపబడవలసిందే.
- ఇతరులకు ఆనందాన్ని పంచి ఇవ్వడం కంటే ఆనందమైనది వేరే లేదు. ఆ ఆనందాన్ని పంచి ఇవ్వగలిగేది స్త్రీ ఒక్కతే.
- కార్యేషు దాసీ, కరణేషు మంత్రీ, భోజ్యేషు మాత, శయనేషు రంభ. స్త్రీ పనులు చేసే సమయంలో దాసిగానూ (అవమానం అని అనుకోదు), ఆలోచనలు చెప్పే సమయంలో మంత్రిగానూ, భోజన సదుపాయాలను సమకూర్చటంలో తల్లిగా కడుపులో ఆకలి చూసి సంతృప్తిగా పెడుతుంది, ఆదమరచి నిద్రపోయేలా సహకరిస్తుంది.
- ఇంటికి దీపం ఇల్లాలు
- మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం
- మహిళా మణిదీపం - మనిషికి ఆదర్శం
- పడతుల విద్యాతృష్ణ - ప్రభాతగీతిక
- ఐకమత్యంతో మెలగుదాం - జాతి ప్రగతి సాధిద్దాం.

**- కొల్లేపల్లి రత్నావతి**